TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 97 ఎడిటర్ : జి.రాజేష్ శుక్రవారం 03 జులై 2026 పేజీలు : 6 వెల రూ. 4.00




Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

## చదివిన ఆర్థికశాస్త్రం కంటే సమాజమే ఎక్కువ నేర్పింది

-ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

- ప్రజల జీవితాల్లో మార్పే అభివృద్ధికి కొలమానం
- అందరికీ అభివృద్ధి ఫలాలు అందేలా ఆర్థిక గణాంకాల విశ్లేషణ
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం
- పాలనలో విస్తృతంగా సాంకేతికత వినియోగం ఐటీ నుంచి ఏఐ వరకు ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం
- పేదలు, ధనికుల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు పి4 కార్యక్రమం
- స్వర్ణాంధ్ర 2047 ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్' లో చంద్రబాబు




తిరుపతి ఐఎన్‌బిటైమ్స్

2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తిరుపతిలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహిస్తోంది. 'స్వర్ణాంధ్ర 2047 ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్' అనే అంశంపై జరుగుతున్న ఈ సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు ప్రొఫెసర్ ఎస్. మహేంద్ర దేవ్, భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్, కేంద్ర గణాంకాలు మరియు



## రాజధాని అమరావతిపై జగన్ కక్ష కట్టారు

- మూడు రాజధానులంటేనే వైసీపీకి 11 సీట్లిచ్చారు
- మావిగన్ తో జగన్ పార్టీని ప్రజలే భూ స్థాపితం చేస్తారు
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

2లో




## గ్రామీణాభివృద్ధిలో ఏపీని అగ్రగామిగా నిలుపుతాం

- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర సహకారం అపూర్వం
- ఏపీకి నిధులు కేటాయింపులో మూడో స్థానం
- 125 రోజులకు పని దినాలు పెంచడం ద్వారా గ్రామీణులకు ఉపాధి భరోసా
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

తిరుపతి, ఐఎన్‌బిటైమ్స్

భవిష్యత్తు భారతదేశం కేవలం నగరాల అభివృద్ధిలోనే లేదు. సంపన్నమైన, సమ్మిళిత అభివృద్ధి కలిగిన గ్రామాల్లో ఉంది. గ్రామీణ భారతానికి కొత్త శక్తినిచ్చేలా వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ (వీబీజీరాంజీ) పథకం నూతనంగా సేవలు అందించనుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, భవిష్యత్తుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎనలేనిది. దేశంలో వి బి జి రామ్ జి నిధుల కేటాయింపులో ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం తృతీయ స్థానం కల్పించడం కేంద్రం అందిస్తున్న సహకారానికి

మిగతా 2లో



## బార్బిక్యూనేషన్ రెస్టారెంట్‌లో కంపు

- కుళ్ళిన ఆహార పదార్థాలు స్వాధీనం
- గతంలో హెచ్చరించినా అదే తంతు
- చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

2లో

## మావిగన్ మా రాజకీయ ఎజెండా

- ఇదే అంశంతో ఎన్నికలు వెళతాం
- మేనిఫెస్టోలనూ పెడతామన్న జగన్
- విజయవాడనే ఇప్పుడు రాజధాని అంటూ ప్రకటన
- జగన్ ప్రకటనలతో వైసిపిలో గందరగోళం



## మంత్రులకు చర్చించే దమ్ము ఉంది

- అందుకే ధైర్యంగా గన్‌పార్క్ వద్దకు వచ్చారు
- బిఆర్ఎస్ నేతలే చర్చకు రాలకుండా పారిపోయారు
- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విమర్శలు



హైదరాబాద్,

కాంగ్రెస్ మంత్రులకు దమ్ము, ధైర్యం ఉందని, అందుకే వారు బహిరంగ చర్చకు ముందుకు వచ్చారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. మంత్రులు పూర్తిగా, పారదర్శకంగా పనిచేస్తున్నారని తెలిపారు.

- మిగతా 2లో పేజిలో

## ఏపీ నుంచి అమలులోకి వీబీ జీ రామ్ జీ పథకం



- రైల్వే కోడూరు నుంచి పథకం ప్రారంభించిన కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎం
- వీబీజీ రామ్ జీ తో రాష్ట్రాలకు రూ.7.5 లక్షల కోట్ల కేంద్ర నిధులు
- ప్రతీ గ్రామ పంచాయితీకి ఏడాదికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు

తిరుపతి, ఐఎన్‌బిటైమ్స్

కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం వీబీ జీ రామ్ జీ ఏపీ నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ఈ చారిత్రక ఘట్టానికి తిరుపతి జిల్లా రైల్వేకోడూరు వేదికైంది. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్' పథకాన్ని ఏపీ నుంచి ప్రారంభించారు.

మిగతా 2లో



## పరిశ్రమల ఏర్పాటుతో రాయలసీమ యువతకు ఉజ్వల భవిష్యత్తు

2లో

- సీమ అంతటా పారిశ్రామిక ప్రగతి
- మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి
- ఓర్వలేక జగన్ డైవర్షన్ పాలిటిక్స్
- మంత్రి సవిత

## కళ్లు చెదిరే ఆస్తులు.. బంగారం, వెండి, నగదు

- ఓ డీఎస్పీ అక్రమాస్తుల విలువ 200 కోట్ల పైమాటే
- డీఎస్పీ భీమిరెడ్డి నివాసాల్లో ఏసిబి సోదాలు
- అక్రమాస్తుల కేసులో అరెస్ట్

మిగతా 2లో



హైదరాబాద్,ఐఎన్‌బిటైమ్స్

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసింది. పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ (పీసీఎస్) విభాగంలో పనిచేస్తున్న భీమ్‌రెడ్డి.. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో గురువారం ఉదయం నుంచి ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగించారు. నార్సింగిలో ఆయన ఇల్లు సహా రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కళ్లుచెదిరే రీతిలో ఆస్తులను ఏసీబీ గుర్తించింది. విల్లా, ఇళ్లు, ప్లాట్లు, కమర్షియల్ స్పేస్‌లు, ఓపెన్ ప్లాట్లు,

# చదివిన ఆర్థికశాస్త్రం కంటే సమాజమే ఎక్కువ నేర్పింది

కార్యక్రమాల అమలు శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్, నీతి ఆయోగ్ సభ్యులు బాలసుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ కె.వి. రాజు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఆర్థికాభివృద్ధి, పాలన, డేటా ఆధారిత నిర్ణయాలు వంటి అంశాలపై వారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను విజయవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులను సన్నద్ధం చేయడం ఈ వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యం. ప్రణాళికల రూపకల్పన నుంచి వాటి అమలు వరకు అనుసరించాల్సిన వ్యూహాలపై అధికారులకు అవగాహన కల్పించనున్నారు. భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో డేటా, సాంకేతికత పాత్రపై ప్రత్యేక చర్చలు నిర్వహిస్తున్నారు. ప్యానల్ చర్చల్లో పాల్గొన్న నిపుణులు ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న పలు కార్యక్రమాలను అభినందిం చారు. ముఖ్యంగా నియోజకవర్గాల వారీగా రూపొందిస్తున్న విజన్ ప్లాన్, పి4 కార్యక్రమం, గ్రామ స్థాయి డేటా సేకరణ, పాలనలో కృత్రిమ మేధ వినియోగం వంటి అంశాలను ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కనిపించడం లేదని, వీటిని జాతీయ స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సాంకేతికతను పాలనలో విస్తృతంగా వినియోగిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఐటీ నుంచి ఏఐ వరకు ప్రతి ఆధునిక సాంకేతికతను రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగిస్తు న్నామని చెప్పారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రాన్ని తీసుకురావడానికి తాము అమెరికా వరకు వెళ్లి కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఆధార్‌ను దేశంలో ఒక గేమ్ చేంజర్‌గా అభివర్ణిస్తూ, ప్రతి ప్రభుత్వ పథకాన్ని ఆధార్‌తో అనుసంధానం చేయడం వల్ల డూప్లికేషన్‌లను నివారించడం సాధ్యమైందన్నారు. ప్రస్తుతం ప్రపంచం డేటా ఆధారిత ఆర్థిక వ్యవస్థ వైపు వేగంగా అడుగులు వేస్తోందని చంద్రబాబు అన్నారు. 'డేటానే సంపదగా మారిన ఈ యుగంలో డేటా ఆధారిత నిర్ణయాలే భవిష్యత్తును నిర్దేశిస్తాయి' అని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా రాష్ట్రంలో సంపద సృష్టికి ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం కూడా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్‌లో పెట్టుబడుల ప్రాధాన్యాన్ని ప్రత్యేకంగా చేర్చినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని శాఖల డేటాను ఒకే వేదికపైకి తీసుకువచ్చే లక్ష్యంతో 'డేటా లేక్' ఏర్పాటు చేస్తున్నామని సీఎం అన్నారు. అలాగే ప్రజల ఆరోగ్య రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేసి 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. పేదలు,



ధనికుల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు పి4 కార్యక్రమాన్ని రూపొందించామని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ప్రతి కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఉమ్మడి కుటుంబ వ్యవస్థను ప్రోత్సహించడం, సమగ్ర అభివృద్ధిని సాధించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా విజన్ 2020ను రూపొందించినప్పుడు అనేక విమర్శలు ఎదుర్కొన్నామని చంద్రబాబు గుర్తు చేశారు. అయితే కాలక్రమేణా ఆ ఆలోచనల ప్రాముఖ్యత అందరికీ అర్థమైందన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను రూపొందిస్తున్నామని తెలిపారు.

# మంత్రులకు చర్చించే దమ్ము ఉంది

గురువారం హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద ఆయన మాట్లాడారు. తప్పు చేయలేదనే నమ్మకంతోనే ప్రజల ముందుకు వచ్చి మంత్రులు చర్చకు సిద్ధమయ్యారని చెప్పారు. అలాగే హరీశ్‌రావు అండ్ కో చర్చకు రావాలని కోరితే వారు తప్పించుకుంటున్నారని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి విమర్శలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. గురుకులాలపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు మంత్రులు ముందుకొచ్చారని దానం నాగేందర్ పేర్కొన్నారు. కాగా, గురుకులాల నిర్వహణ, అవినీతి ఆరోపణల అంశంపై రాజకీయ వేడి మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహ్మద్ అజారుద్దీన్ బహిరంగ చర్చకు సిద్ధమయ్యారు. బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పలు అంశాలపై చర్చించడానికి రెడీ అని చెప్పారు. అయితే, ఈరోజు కాంగ్రెస్ మంత్రులు మొదటగా అసెంబ్లీకి బయలుదేరారు. అనంతరం గన్‌పార్క్‌కు చేరుకుని తమ సన్నద్ధతను ప్రకటించారు. గురుకులాల వ్యవహారంలో తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని, అవినీతి ఆరోపణలపై ఎలాంటి చర్చకైనా సిద్ధమని మంత్రులు స్పష్టం చేశారు.

## గ్రామీణాభివృద్ధిలో ఏపీని అగ్రగామిగా నిలుపుతాం

మచ్చుతునక అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశంలో మొదలుపెట్టబోతున్న వి బి జి రామ్ జి పథకం ప్రారంభోత్సవం లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "జాతీయస్థాయి కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గం వేదిక కావడం ఆనందంగా ఉంది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో శివరాజ్ సింగ్ చౌహన్ ని పథకాన్ని ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభించాలని కోరిన వెంటనే ఒప్పుకున్నారు. రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో గ్రామీణ భారతం కొత్తదశలోకి ప్రయాణించాలని, 2047 వికసిత్ భారత్ లో భారత దేశ గ్రామాలు అభివృద్ధితో కళకళలాడాలని కోరుకుంటున్నాను. నిజమైన సిరిసంపదలకు గ్రామీణ భారతదేశ మూలం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

# ఏపీ నుంచి అమలులోకి వీబీ జీ రామ్ జీ పథకం

దీంతో దేశవ్యాప్తంగా ఈ పథకం అమల్లోకి వచ్చింది. ముక్కవారిపల్లి గ్రామంలో రూ.4.55 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన మూడు పనుల్ని ముగ్గురు నేతలూ లాంఛనంగా ప్రారంభించారు. సామాజిక వర్షపు నీటి సంరక్షణ కుంట, మ్యాజిక్ డ్రెయిన్, మొక్కల పెంపకం కార్యక్రమాలను వీబీ జీ రామ్ జీ మిషన్ కింద తొలుత చేపట్టారు. ఈ పథకం కింద స్థానిక లబ్ధిదారులకు కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎంలు కలిసి వీబీజీ రామ్ జీ జాబ్ కార్డులను అందజేశారు. కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ లు వీబీ జీ రామ్ జీ ప్రోత్సాహక గీతాన్ని ఆవిష్కరించారు. ఈ పథకం కింద సమాచార బుక్ లెట్, కంపెండియం ఆఫ్ ఆర్టికల్స్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విడుదల చేశారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజివికా మిషన్ పోర్టల్ ను నేతలు ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ వీబీ జి రామ్ జీ పథకం ఏపీలోని రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావటం చారిత్రాత్మకం. గతంలో నరేగా రాయలసీమ ప్రాంతం నుంచే ప్రారంభమైంది. ఇప్పుడు కూడా వీబీజీ రామ్ జీ పథకం ఇక్కడి నుంచే ఆవిష్కృతం అయ్యింది. కేంద్రం నుంచి రూ.7,700 కోట్లు, రాష్ట్రం మరో రూ.4 వేల కోట్ల వ్యయంతో వీబీజీ రామ్ జీ కింద పనులు చేపడతాం. రూ.11 వేల కోట్ల పైచిలుకు మొత్తంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో ఈ పథకం కింద గ్రామాల రూపు రేఖలు మారతాయి. 125 రోజుల పని దినాలతో గ్రామీణ అభివృద్ధికి కావాల్సిన ఏ పనైనా చేపట్టేందుకు వీబీజీ రామ్ జీ కింద అవకాశం కల్పిస్తోంది. రహదారులు, డ్రైనేజీలు, కాలువలు ఇలా వేర్వేరు ఆస్తుల కల్పనకు ఆస్కారం ఉండేలా ఈ పథకం వినియోగిస్తాం. జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ లాంటి సాంకేతికతతో పూర్తి



పారదర్శకంగా ఈ పథకం నిర్వహిస్తాం. గాలేరు నగరి నుంచి కోడూరుకు నీళ్లు తీసుకువస్తాం, జలధార ద్వారా భూగర్భ జలాలను కూడా పెంచుతాం. రాష్ట్రాలు వ్యయం చేసేలా ఈ పథకం చేపట్టటం భారం కాదు బాధ్యత. 13,226 గ్రామాల్లో ఒకే మారు గ్రామసభలు పెట్టి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కే దక్కింది. 7,000 కి.మీ. మేర సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 నీటి తొట్టెలు, 1.07 లక్షల ఫార్మ్ పాండ్లు, 1,373 కి.మీ మేర గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, 1.66 లక్షల ఎకరాల్లో పండ్ల తోటల సాగు జరిగింది. రూ.16,695 కోట్లు ఖర్చు చేశాశీ. ఈ ఏడాది 10 వేల కి.మీ. గ్రావెల్ రోడ్లు, 1,500 కి.మీ. సిమెంట్, బీటీ రోడ్లు, 500 కి.మీ. మేజిక్ డ్రైన్లు, లక్ష ఎకరాల్లో పండ్ల తోటలు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా పొలాలకు వెళ్లే డొంక రోడ్లు కూడా జీ రామ్ జీ పథకం కింద నిర్మించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**రెండేళ్లలో రాష్ట్రాన్ని నిలబెట్టాం..**

జల్ జీవన్ మిషన్ సహా 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేస్తే వాటిని తిరిగి పునరుద్ధరించామని సీఎం అన్నారు. రూ.28 వేల కోట్లతో వివిధ పథకాలు చేపడుతున్నామని విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి రెండేళ్లలో మాట నిలుపుకున్నామని వివరించారు.

## బార్బీక్యూనేషన్ రెస్టారెంట్‌లో కంపు

హైదరాబాద్,జూలై2:హైదరాబాద్ ఉప్పరపల్లిలోని బార్బిక్యూనేషన్ రెస్టారెంట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలతోపాటు, పాడైపోయిన చికెన్, మటన్, ఫిష్, ఐస్‌క్రీమ్స్, పండ్లు వంటి పదార్థాలను ఫ్రిడ్జ్‌లో నిల్వ చేసినట్లు గుర్తించారు. పాడైన మాంసంపై స్టిక్కర్లను మార్చి వినియోగిస్తున్నట్లు గుర్తించారు. కిచెన్ అపరిశుభ్రంగా ఉన్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి తెలిపారు. గతంలో ఇలానే తనిఖీలు చేసినప్పుడు నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలగా.. తీరు మార్చుకోవాలని సూచించినట్లు చెప్పారు. అయినా రెస్టరంట్ యాజమాన్యం తీరు మారలేదని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు జరిమానా విధించినట్లు తెలిపారు.

ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీల్లో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. తనిఖీల్లో కుళ్లిపోయిన, గడువు ముగిసిన చికెన్, మటన్, చేపలు, ప్రాన్స్, కేక్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏ ఐటమ్ చెక్ చేసినా పరిస్థితి అలాగే ఉండటంతో అధికారులు షాకయ్యారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను మార్చి, కొత్త తేదీలు ముద్రించి వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడేలా ఆహార పదార్థాలను నిల్వ చేసి వినియోగిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైందని ఫుడ్ సేఫ్టీ అధికారి సౌమ్య తెలిపారు. ఇలాంటి ఉల్లంఘనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. గతంలో కూడా ఇదే రెస్టారెంట్‌పై తనిఖీలు నిర్వహించినప్పటికీ యాజమాన్యం తీరులో మార్పు కనిపించలేదని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న ఆహార పదార్థాలను ధ్వంసం చేసి, రెస్టారెంట్ యాజమాన్యంపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ సందర్భంగా చెప్పారు.

# రాజధాని అమరావతిపై జగన్ కక్ష కట్టారు

అమరావతి, శరవేగంగా నిర్మాణం జరుపుకుంటున్న ఆంధ్రుల కలల రాజధాని అమరావతిపై జగన్మోహన్ రెడ్డి కక్ష కట్టాడని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. భారీగా తరలి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సంబంధిత సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టారు. గ్రీవెన్స్ అనంతరం మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలిని దుయ్యబట్టారు. రాష్ట్ర విభజన అనంతరం జరిగిన అసెంబ్లీ సమావేశాల సాక్షిగా అమరావతి రాజధాని అయితే తనకు ఎటువంటి ఇబ్బందీ లేదని స్పష్టం చేసిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. రైతుల నుంచి 30,000 ఎకరాలు తగ్గకుండా చూడాలని అప్పట్లో జగన్ సలహా ఇచ్చిన విషయాన్నీ ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. అనంతరం తాను ఇక్కడే ఇల్లు కూడా కట్టుకున్నా అన్నాడన్నారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల అనంతరం మూడు రాజధానులు అంటూ కాలయాపన చేశాడన్నారు. మూడు చోట్లా ఒక్క ఇటుక కూడా వేయలేదని దుయ్యబట్టారు.

అధికారంలో ఉన్న ఐదేళ్లూ మూడు రాజధానుల పేరుతో కాలక్షాపం చేసిన జగన్ తన కోసం మాత్రం రూ.450 కోట్లతో ప్యాలెస్ నిర్మించుకున్నాడని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రతిపాదించిన మూడు రాజధానులను, ఆ పార్టీ ప్రజలు తిరస్కరించినట్లు తెలిపారు. మూడు రాజధానుల నినాదంతో వైసీపీని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుతో లిరాయలసీమ

# యువతకు ఉజ్వల భవిష్యత్తు




జమ్మలమడుగు/కడప, భీమోదయం: రాయలసీమలో పరిశ్రమలు నెలకొల్పుతూ, ఈ ప్రాంత యువత ఉజ్వల భవిష్యత్తుకు సీఎం చంద్రబాబు పునాదులు నిర్మిస్తున్నారని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత తెలిపారు. జమ్మలమడుగులో ఏర్పాటు చేయబోయే స్టీల్ ప్లాంట్ తో యువతకు ఉపాధి లభించడమే కాకుండా ఈ ప్రాంత రూపురేఖలే మారనున్నాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధితో సీఎం చంద్రబాబు కు వస్తున్న పేరు ప్రఖ్యాతలను చూసి, జగన్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. ప్రజలను డైవర్ట్ చేయడానికి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారని, ఆయనకున్న క్రెడిట్ ఏంటో ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. జమ్మలమడుగులోని సున్నపురాళ్లపల్లె వద్ద రూ.16,350 కోట్లతో శుక్రవారం చేపట్టబోయే స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనుల ఏర్పాట్లను ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, పుత్తా కృష్ణా చైతన్యరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు భూపేశ్ రెడ్డి, ఇతర కూటమి నేతలతో కలిసి జిల్లా ఇన్చార్జి మంత్రి గురువారం పరిశీలించారు.

అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రాయలసీమలోని అన్ని ప్రాంతాలను సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తున్నారన్నారు. పరిశ్రమలను ఏర్పాటు చేయడమే కాకుండా సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తున్నారన్నారు. ముఖ్యంగా రాయలసీమలోని కర్నూలు, చిత్తూరు, కడప సహా అన్ని జిల్లాల్లోనూ పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ, ఈ ప్రాంత యువతకు ఉజ్వల భవిష్యత్తు అందజేస్తున్నారన్నారు. జమ్మలమడుగులోని సున్నపురాళ్లపల్లె వద్ద రూ.16,350 కోట్లతో శుక్రవారం చేపట్టబోయే స్టీల్ ప్లాంట్ తో వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభించనుందన్నారు.

## మావిగన్ మా రాజకీయ ఎజెండా

విజయవాడ,జూలై2 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని స్థాపన అంశంపై ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. మావిగన్ రాజధానిని తమ ఎజాండగా చేర్చామని, దీనితోనే ఎన్నికలకు వెళతామని ప్రకటించారు. దీనిని మేనిఫెస్టోలోనూ పెడతామని అన్నారు. ఇదో ఛాలెంజ్ అంటూ సవాల్ చేశారు. గత ఐదేళ్ల పాటు అమరావతిని కాదని, వికేంద్రీకరణెళి ధ్యేయంగా 'మూడు రాజధానుల' విశాఖపట్నం, అమరావతి, కర్నూలు నినాదంతో ముందుకు సాగి, అదే ఎజెండాతో ఎన్నికలకు వెళ్లిన ఆ పార్టీ ఓటమి తర్వాత తన వ్యూహాన్ని మార్చింది. ఇటీవల మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాల కలయికగా 'మావిగన్' సరికొత్త రాజధాని ప్రతిపాదనను జగన్ తెరపైకి తెచ్చారు. అయితే, నిన్నటి వరకు 'మావిగన్' నినాదంతోనే ముందుకు వెళ్తామని చెప్పిన జగన్, తాజాగా 'విజయవాడే ఆంధ్రప్రదేశ్ రాజధాని' అంటూ సంచలన ప్రకటన చేయడం రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేసింది. ఈ వరుస మార్పులతో అసలు రాజధాని విషయంలో వైసిపి అంతర్గత వ్యూహం ఏంటనే దానిపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.రాజధాని మార్పులపై అధినేత జగన్ ఒకదాని తర్వాత ఒకటిగా మారుస్తున్న ప్రకటనలతో సొంత పార్టీ నేతలు, శ్రేణులే తీవ్ర గందరగోళంలో పడ్డారు.

# కళ్లు చెదిరే ఆస్తులు..బంగారం, వెండి, నగదు

వ్యవసాయ భూములకు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణతో పాటు కర్ణాటకలోనూ భీమ్‌రెడ్డికి వ్యవసాయ భూములు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ఆయన ఇంట్లో భారీ స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలు, సుమారు రూ.43.06 లక్షల నగదు, దాదాపు 2 కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులు, 23 విదేశీ మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంబాగ్‌లోని వెస్పెల్లా మెడోస్‌లో విల్లా, టెలికాంనగర్‌లో జీప్లస్2 పెంట్‌హౌస్‌తో ఇల్లు, ఒక ప్లాట్, గచ్చిబౌలిలో ఒక ప్లాట్, మణికొండలో 500 గజాల 5 కమర్షియల్ కాంప్లెక్స్‌లో వాటా, 3,000 చదరపు అడుగుల కమర్షియల్ స్పేస్‌లను గుర్తించారు. తెల్లాపూర్‌లో రెండు ప్లాట్లు, ప్రగతి రిసార్ట్స్ సమీపంలో 500 గజాల ప్లాట్, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో 3.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు తేల్చారు. కర్ణాటకలో పెద్ద ఎత్తున వ్యవసాయ భూములు ఉన్నట్లు గుర్తించారు. వేర్వేరు చోట్ల దాదాపు 45 ఎకరాలు ఉన్నట్లు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నాగోల్ కామినేని ఆస్పత్రి సమీపంలో 200 గజాల ప్లాట్, పటాన్‌చెరు జీపీఆర్ హౌసింగ్ సొసైటీ సమీపంలో 400 గజాల ప్లాట్, పటాన్‌చెరులో మరో 200 గజాల ప్లాట్, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్‌లో 1,000 గజాల స్థలం, శ్రీరాఘవేంద్ర రాక్‌శాండ్ మినరల్స్‌లో రూ.75 లక్షల పెట్టుబడి, వికారాబాద్ జిల్లాలో 4.20 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తించారు. డీఎస్పీ బ్యాంకు ఖాతాల్లో రూ.19.91 లక్షల నిల్వలు ఉన్నట్లు ఏసీబీ అధికారులు తేల్చారు. ఆయనపై అక్రమాస్తుల కేసు నమోదు చేశారు.

# మైనారిటీ సంక్షేమం,సాధికారత,న్యాయపాలనలో చారిత్రాత్మక పురోగతి

అమరావతి, జూలై 2 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం "స్వర్ణాంధ్రప్రదేశ్ 2047" లక్ష్య సాధన దిశగా సంక్షేమం, సామాజిక న్యాయం, మైనారిటీల సాధికారత, పారదర్శక న్యాయపాలనకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి నస్యం మహమ్మద్ ఫరూక్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గత రెండేళ్లలో మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, హజ్ సేవలు, డిజిటల్ పరిపాలన, న్యాయ సంస్కరణలు, కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధి, న్యాయవాదుల సంక్షేమం, ఈ-కోర్టుల విస్తరణ వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. 2026-27లో కూడా మైనారిటీల సాధికారత, సమాన న్యాయం, నాణ్యమైన న్యాయపాలన, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు మరింత ప్రాధాన్యతనిస్తూ, ప్రతి పౌరుడికి న్యాయం, ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, 'స్వర్ణాంధ్రప్రదేశ్?2047' విజన్ సాధనలో ఇదే దిశగా ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. 2024-25 నుండి 2026-27 వరకు మైనారిటీల సంక్షేమ శాఖకు రూ.16,147.23 కోట్ల బడ్జెట్ కేటాయించగా, గత రెండేళ్లలో రూ.9,759.70 కోట్లు వ్యయం చేయబడిందని మంత్రి తెలిపారు. ఇందులో మైనారిటీల సంక్షేమ కార్యక్రమాల అమలుకు రూ.4,850.91 కోట్లు నేరుగా ఖర్చు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా మైనారిటీ వర్గాలకు విస్తృత స్థాయిలో ప్రయోజనం చేకూరిందన్నారు. ఔఖీ భరోసా పెన్షన్ ద్వారా 3.38 లక్షల మందికి రూ.3,668.74 కోట్లు, తల్లికి వందనం కింద 92,105 కుటుంబాలకు రూ.138 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ద్వారా 67,852 మంది విద్యార్థులకు రూ.165 కోట్లు, దీపం-2 పథకం ద్వారా 12.66 లక్షల కుటుంబాలకు రూ.221.36 కోట్లు అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్ సేవలో, మెరైన్ ఫిషింగ్ బ్యాన్ రిలీఫ్, ఇమామ్‌లు, మౌజన్లు, పాస్టర్ల గౌరవ వేతనాలు, ఖఓఏఎఐ, హజ్ యాత్ర, రంజాన్, హైటీ, మైనారిటీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాలకు నిధులు విడుదల చేయడంతో పాటు, సిఇడిఎమ్ ద్వారా 10,543 మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి మైనారిటీల సామాజిక, విద్యా, ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నదన్నారు. విద్యే మైనారిటీల సాధికారతకు ప్రధాన సాధనంగా భావిస్తున్న ప్రభుత్వం, "తాలిమ్-ఎ-హునర్" పథకం ద్వారా 250 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు రూ.6 కోట్ల వ్యయంతో కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత రెసిడెన్షియల్



ఇంటర్మీడియట్ విద్యను అందిస్తోందన్నారు. అలాగే టెట్‌కు 4,300 మంది, డిఎస్‌సి-2025కు 1,780 మంది అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించగా, వారిలో 435 మంది కాల్ లెటర్లు పొందారన్నారు. అదేవిధంగా 350 మంది విద్యార్థులకు నీట్, ఎంసెట్ కోచింగ్, 7,000 మంది ఎస్‌ఎస్‌సి ఉర్దూ మీడియం విద్యార్థులకు ఉచిత వర్కుబుక్‌లు అందించడంతో పాటు, సిఇడిఎమ్ ఆన్‌లైన్ స్టూడియో మరియు సిఇడిఎమ్ యాప్ ద్వారా ఆధునిక ఆన్‌లైన్ కోచింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, నిర్వహణలో ప్రభుత్వం కీలక విజయాలు సాధించిందన్నారు.88 ఎకరాల వక్ఫ్ భూమిని ఆక్రమణదారుల నుంచి తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తొలిసారిగా 616.65 ఎకరాల వక్ఫ్ భూమికి తహసీల్దార్ల ద్వారా లీజు వేలం నిర్వహించగా, 5,028 వక్ఫ్ సంస్థల వివరాలను సెంట్రల్ పోర్టల్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు.

## జన్మతః పిల్లల పౌరసత్వం కేసు

### సుప్రీం తీర్పుతో ఊరట చెందిన ఎన్నారైలు



న్యూయార్క్,జూలై2

విదేశీ వలసదారుల పిల్లల పౌరసత్వాన్ని పరిరక్షిస్తూ అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై భారతీయ అమెరికన్ల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విదేశీయుల పిల్లలకు పౌరసత్వం నిరాకరించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులు, తాత్కాలిక వీసాలు కలిగిన వారి పిల్లలు అమెరికాలో జన్మిస్తే.. వారిని అమెరికన్లుగానే పరిగణించాలని కోర్టు తీర్పునిచ్చింది. దీనిపై ఇండో అమెరికన్లు హర్షం చేస్తున్నారు. ఈ తీర్పు అమెరికాలోని వలస కుటుంబాలకు గొప్ప భరోసా కల్పించిందంటున్నారు. ట్రంప్ జారీచేసిన కార్యనిర్వాహక ఉత్తర్వుల్లో ప్రత్యక్షంగా ప్రభావితం అయ్యేది భారత్, దక్షిణాసియా వలస కుటుంబాలేనన్నారు. అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన ఈ తీర్పు 'చరిత్రాత్మక విజయం' అని పలువురు ఎన్నారైలు అభివర్ణించారు. దాదాపు 52 లక్షల మంది ఇండో అమెరికన్లలో 12 లక్షల మందికి పైగా ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డు కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని ఎఫ్‌ఐఐడీఎస్ అధ్యక్షుడు ఖండేరావ్ కంద్ తెలిపారు. అమెరికాలో ప్రస్తుతం 6 నుంచి 7 లక్షల మంది హెచ్1బీ వీసాదారులు ఉన్నట్లు తాజా అంచనాలు పేర్కొంటున్నాయి. వారిలో 70 శాతానికి పైగా భారతీయులే ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో హెచ్1బీ వీసాదారులకు ఊరట లభించనుంది.

## సమాధానం చెప్పలేనప్పుడు సవాళ్లు ఎందుకు?

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్



హైదరాబాద్,జులై 2 అసత్యాలతో ప్రజలను మభ్యే పెట్టే కార్యక్రమం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు విమర్శించారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలకు సమాధానం ఇచ్చే తెగువ కాంగ్రెస్ సర్కార్‌కి లేదని ఎద్దేవా చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సవాల్ చేశారని.. ప్రెస్‌క్లబ్‌కి వెళ్తే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుల విషయంలో దమ్ముంటే రావాలని సీఎం సవాల్ చేశారని తెలిపారు. పలు విషయాలపై చర్చించడానికి తాము సిద్ధమని రేవంత్‌రెడ్డికి చెప్పామని.. ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. సవాల్ విరిసిన ముఖ్యమంత్రి పారిపోయారని సెటైర్లు గుప్పించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్యలో సవాల్ విసిరారని.. సీఎం పంపితే జూపల్లి వస్తున్నారని తాము అనుకున్నామని.. కానీ పనికి మాలిన డైలాగ్‌లను జూపల్లి కొడుతున్నారని వ్యగ్యంగా అన్నారు. సవాల్ విసిరి మంత్రులు పారిపోతున్నారంటేనే.. ఈ ప్రభుత్వ అసమర్థత ఏంటో తెలిసిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చర్చకు బయల్దేరగానే ఈ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయించిందని ప్రశ్నించారు. గన్‌పార్కు రమ్మన్నారని.. వెళ్తుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చేతకాని వాళ్లు ఎందుకు సవాల్ విసరాలని నిలదీశారు. అసెంబ్లీలో తనకు గంట సమయం ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## నేడు కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం

కర్నూలు,జులై 2రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. అందులో భాగంగానే ఈ నెల 3వ తేదీన కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. కడప స్టీల్ ప్లాంట్‌పై వైసీపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు

. రాయలసీమ బిడ్డ అని పేరు చెప్పుకున్న జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆ ప్రాంతానికి ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో తెదేపా జెండా ఇంకా 30 ఏళ్లు ఎగురుతూనే ఉంటుందని ఎంపీ అన్నారు. రాష్ట్రంలో కేవలం తెదేపా పాలనలో అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్ల పండగ కొనసాగుతుందని అన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు పింఛన్లను అందజేశామన్నారు.

## ఎన్టీపీసి సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ పూర్తి

కరీంనగర్,జులై 2 రామగుండం ఎన్టీపీసీలోని బ్యాలెన్స్ రిజర్వాయర్‌లో 176మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు పూర్తిస్థాయి వాణిజ్య ఉత్పత్తి దశలోకి చేరుకుంది. తాజాగా మంగళవారం చివరి 41.6మెగావాట్ల యూనిట్ కమర్షియల్ ఆపరేషన్‌లోకి వచ్చింది. ఈ ప్రాజెక్టులో 56మెగా వాట్ల ఫ్లోటింగ్ సోలార్, 120మెగావాట్ల సర్ఫేస్‌సోలార్ ప్రాజెక్టును నిర్మించారు. ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో ఇంతకుముందు 100మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును నిర్మించారు. మూడేళ్లుగా ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యంతో పనిచేస్తుంది. ఈక్రమంలో ఈప్రాజెక్టు విస్తరణను ఎన్టీపీసీ యాజ మాన్యం చేపట్టింది.

## తిరుచ్చి ఉప ఎన్నికపై వీడని ఉత్కంఠ

### పోటీ నుంచి తప్పకున్న లారెన్స్- నటి త్రిష పోటీ చేస్తారంటూ ప్రచారం

చెన్నై,జూలై2 కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష పేరు మరోసారి తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆమె త్వరలో రాజకీయాల్లోకి అడుగుపెడతారని ప్రచారం సాగుతోంది. తిరుచ్చి ఉపఎన్నికలో అధికార పార్టీ తరఫున బరిలో నిలుస్తారా? అనే చర్చలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ ప్రచారానికి ప్రధాన కారణం హీరో, కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ తీసుకున్న నిర్ణయమే. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండింట్లోనూ విజయం సాధించారు. అనంతరం తిరుచ్చి స్థానానికి రాజీనామా చేయడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. మొదట ఈ స్థానంలో రాఘవ లారెన్స్ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆయన కూడా రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి చూపినట్లు వార్తలు వచ్చాయి. అయితే చివరి నిమిషంలో ఆయన పోటీ నుంచి తప్పుకోవడంతో ఇప్పుడు తిరుచ్చి అభ్యర్థి ఎవరనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో త్రిష పేరు తెరపైకి వచ్చింది. విజయ్‌కు సన్నిహితురాలిగా పేరున్న త్రిషను రాజకీయాల్లోకి తీసుకురావాలనే ఆలోచన ఉందా? ఆమె ఉపఎన్నికలో పోటీ చేసే అవకాశం ఉందా? అనే ఊహాగానాలు తమిళ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు త్రిష గానీ, ముఖ్యమంత్రి విజయ్ గానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం అంతా ఊహాగానాలకే పరిమితమైంది. అయినప్పటికీ త్రిష రాజకీయ అరంగేట్రంపై తమిళనాట ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. అధికారిక ప్రకటన వస్తేనే ఈ వార్తలకు పూర్తి స్పష్టత రానుంది. ఇక సినిమాల విషయానికి వస్తే త్రిష ప్రస్తుతం సినిమాలతోను బిజీగా ఉంది. ఇటీవల కరుప్పు చిత్రంతో పెద్ద హిట్ కొట్టిన త్రిష ఇప్పుడు చిరంజీవి విశ్వంభర సినిమాతో సందడి చేసేందుకు సిద్ధమైంది. మరోవైపు పలు చిత్రాలకి సైన్ చేసింది. ఈ వయస్సులోను త్రిష వరుస అవకాశాలు అందిపుచ్చుకోవడం , అలానే మంచి హిట్స్ దక్కించుకోవడం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.

## అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

### తొలి బృందానికి చందర్‌కోట్ వద్ద స్వాగతం




శ్రీనగర్,జూలై2 :హిమాలయాల్లో వెలిసిన పవిత్ర అమర్‌నాథ్ హిమలింగ దర్శన యాత్ర ప్రారంభమైంది. క్షేత్ర దర్శనానికి బాల్తాల్ రూట్ లో వెళ్తున్న భక్తుల తొలి బృందానికి జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ఉన్న చందర్‌కోట్ వద్ద ఘన స్వాగతం లభించింది. రాంబన్ జిల్లా యంత్రాంగం, సివిల్ సొసైటీ సభ్యులు, వివిధ సంస్థలు భక్తులకు ఆత్మీయ ఆతిథ్యంతో స్వాగతం పలికాయి. అంతకుముందు, జమ్మూలోని భగవతీ నగర్ బేస్ క్యాంప్ నుంచి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ వార్షిక యాత్ర కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. భక్తులను స్వాగతించిన వారిలో డీఐజీ సర్గ్గాన్ శుక్లా, రాంబన్ డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ అలియాస్ ఖాన్, ఎస్ఎస్పీ అరుణ్ గుప్తా, ట్రాఫిక్ ఎస్ఎస్పీ రాజా ఆదిల్ హమీద్ సహా పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. తర్వాత, భక్తులు బస చేసే మొదటి ప్రధాన కేంద్రం చందర్‌కోట్. ఈ పవిత్ర యాత్ర సాఫీగా, సురక్షితంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపట్టింది. చందర్‌కోట్ లంగర్ సైట్ వద్ద భక్తులకు అవసరమైన వసతులు, భోజన సదుపాయాలను సిద్ధం చేశారు. పోలీస్, ఆర్మీ, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ , ట్రాఫిక్ పోలీస్, ఆరోగ్య శాఖ, ÷ూఆఖీఈ,, ÷ర్ అండ్ ఎమ్జర్గ÷న్సీ సర్వీసెస్ వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

## నకిలీ వీసాలతో మస్కట్‌కు వెళ్లే ప్రయత్నం

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 20మంది మహిళల అరెస్ట్

హైదరాబాద్,జులై 2శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో 20 మంది మహిళా ప్రయాణికులను ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్ట్ చేశారు. మస్కట్‌కు వెళ్లేందుకు వచ్చిన వీరి వద్ద నకిలీ వీసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గురువారం 20 మంది మహిళలు ఎయిర్‌పోర్టుకు వచ్చారు. వీరంతా ఒమాన్ ఎయిర్‌లైన్స్ విమానంలో మస్కట్ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ 20 మంది మహిళలను ఎయిర్‌పోర్టులో ఇమ్మిగ్రేషన్ అధికారులు చెకింగ్ చేశారు. దీంతో అసలు విషయం బయటపడింది. మహిళల దగ్గర నకిలీ వీసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వెంటనే 20 మందిని ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని ఎయిర్‌పోర్ట్ ఔట్‌పోస్ట్ పోలీసులకు అప్పగించారు. దీంతో 20 మంది మహిళా ప్రయాణికులను ఔట్‌పోస్ట్ పోలీసులు విచారిస్తున్నారు. నకిలీ వీసాలు ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎవరు ఇచ్చారు అనేదానిపై ఆరా తీస్తున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కవిత ఉప్పల్ భూపోరాటానికి పిలుపు

### ఎక్కడిక్కడే టిఆర్ఎస్ కార్యకర్తల అరెస్ట్



హైదరాబాద్,జులై 2: రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులను, తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ఎక్కడిక్కడే అరెస్టు చేసారు. టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత గురువారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో భూపోరాటానికి పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ పోరాటం కొనసాగనుంది. ఈ మేరకు ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న టీఆర్ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చేందుకు

సిద్ధమయ్యారు. అయితే, భూపోరాటానికి వెళ్తారనే సమాచారంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. దీంతో ముందస్తు అరెస్టులను ఆ పార్టీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. మరోవైపు, ఈరోజు ఉదయం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో భూపోరాటం జరిగే ప్రాంతానికి కల్వకుంట్ల కవిత చేరుకోనున్నారు. దీంతో ఆ ప్రాంతంలో మొత్తం ఉద్రిక్త వాతావరణం నెలకొంది.


# ప్రత్యేక పాత్రలో హృత్రిక రోషన్

పాత్రలో



మాఫియా, ప్రతీకార నేపథ్యం, కుటుంబ అంశాల మేళవింపుగా రూపొంది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న చిత్రం 'జైలర్'. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ చిత్రానికి సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. తాజాగా 'జైలర్ 2' షూటింగ్ పూర్తయినట్లు టీమ్ తెలిపింది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని వెల్లడించింది. నిజానికి ఈ సినిమా చిత్రీకరణ ఈ ఏడాది ఏప్రిల్‌లోనే పూర్తయింది. కానీ, నెల్సన్ ఈ కథలో మరికొన్ని కొత్త సన్నివేశాలు యాడ్ చేసి 25 రోజుల పాటు మళ్లీ షూటింగ్ నిర్వహించారు. తాజాగా అవి కూడా పూర్తయినట్లు చిత్రబృందం పేర్కొంది.


ఈ చిత్రంలో హృతిక్ రోషన్ అతిథి



నటిస్తున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఆయన చెన్నై రావడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. ఈ 25 రోజుల షెడ్యూల్‌లో ఆయనకు సంబంధించిన సన్నివేశాలనే చిత్రీకరించారని సమాచారం. ఈ ఏడాది సెప్టెంబర్‌లో సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'జైలర్'లో పలు భాషలకు చెందిన అగ్రతారలు అతిథి పాత్రల్లో మెరిసిన విషయం తెలిసిందే. రెండో భాగంలోనూ ఆ సందడి కొనసాగనుంది. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కూడా ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. మొదటి భాగం ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే సీక్వెల్ ప్రారంభమవుతుందని గతంలో శివరాజ్ కుమార్ తెలిపారు.

## జైలర్-2 షూటింగ్ పూర్తి

# నేడు థియేటర్లలోకి నాగబంధం మూవీ





## హిందీ వర్షన్‌కు బై వన్ గెట్ 2 ఆఫర్

పౌరాణిక అంశాలు, ఫాంటసీ అడ్వెంచర్, థ్రిల్లింగ్ కథాంశంతో తెరకెక్కిన 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' సినిమా జులై 3న శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు అభిషేక్ నామా రూపొందించిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ప్రధాన పాత్రల్లో నటించారు. విడుదలకు ముందే ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడగా, ఇప్పుడు మేకర్స్ మరో ప్రత్యేక నిర్ణయంతో అందరి దృష్టిని ఆకర్షించారు. సినిమా విడుదల రోజునే ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షించేందుకు చిత్ర బృందం 'బై వన్ గెట్ వన్' ఆఫర్‌ను ప్రకటించింది. ఒక టికెట్ కొనుగోలు చేస్తే మరో టికెట్ ఉచితంగా అందించే ఈ స్కీమ్‌ను తొలి రోజు నుంచే అమలు చేస్తున్నారు. ఇటీవల బాలీవుడ్ సినిమాల్లో ఇలాంటి ప్రమోషనల్ ఆఫర్లు ఎక్కువగా కనిపిస్తుండగా, ఇప్పుడు తెలుగు సినిమాల్లో కూడా ఈ తరహా మార్కెటింగ్ వ్యూహాలు చోటుచేసుకోవడం ఆసక్తికరంగా మారింది. అయితే, ఈ ఆఫర్ కేవలం హిందీ వెర్షన్‌కు మాత్రమే వర్తిస్తుందని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు లేదా ఇతర భాషల వెర్షన్లకు ఈ సదుపాయం ఉండదు. 'నాగబంధం'ను అత్యంత భారీ నిర్మాణ విలువలతో రూపొందించారు. పౌరాణిక కథాంశానికి ఆధునిక విజువల్ ఎఫెక్ట్స్‌ను జోడిస్తూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దినట్లు మేకర్స్ చెబుతున్నారు. ఫాంటసీ ప్రపంచం, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండనున్నాయని ప్రచార చిత్రాలు సూచిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అడ్వెంచర్ అంశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఈ చిత్రంలో సీనియర్ నటులు జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్,

మురళీ శర్మ, దక్ష నగర్కర్, రిషభ్ సాహ్నీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# 10న వస్తున్న లఖిల్ లెనిన్

## గ్యాప్ తరవాత విజయం కోసం ఎదురుచూపు



'లెనిన్'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు అఖిల్. మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జులై 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాను మూడేళ్ల విరామం తీసుకోవడానికి గల కారణాన్ని అఖిల్ వివరించారు. ఏజెంట్' సినిమా విడుదలైన మూడు నెలలకు నేను ప్రమాదవశాత్తు బాత్రూంలో పడ్డాను. గాజు ముక్కలు నా చేతికి బలంగా గుచ్చుకున్నాయి. ఎడమ చేతి వేళ్లకు రెండు శస్త్రచికిత్సలు జరిగాయి. 48 కుట్లు పడ్డాయి. 8 నెలల పాటు బరువులు ఎత్తలేకపోయాను. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి 16 నెలలు పట్టింది. మూడేళ్లు విరామం తీసుకున్నందుకు నా అభిమానులు నాపై కోపంగా ఉన్నారు. ఇలా మరోసారి జరగదని వాళ్లకు నేను హామీ ఇస్తున్నాను అని అఖిల్ చెప్పారు. లెనిన్ చిత్రం గురించి మాట్లాడుతూ.. కథ వినగానే కొత్త అనుభూతి కలిగిందన్నారు. పాత్రల్లోని విభిన్న కోణాలు ఆశ్చర్యపరిచాయని తెలిపారు. ఇలాంటి కథే కాదు.. ఈ అంశంమీద ఒక్క సినిమా కూడా రాలేదని పేర్కొన్నారు. అందుకే ఇలాంటి సినిమాతోనే కమ్‌బ్యాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

# దసరాకు విడుదల కానున్న విశ్వంభర

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'విశ్వంభర' విడుదలపై ఎట్టకేలకు ఒక స్పష్టత వచ్చేసినట్లు తెలుస్తుంది. ఈ భారీ బ్జడెట్ విజువల్ వండర్ సినిమాను రాబోయే దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహలు చేస్తుంది. చిరంజీవి ఎపిక్ ఫాంటసీ 'విశ్వంభర' దసరా పండుగ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తోంది అంటూ పలువురు మీడియా, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పోస్ట్లు పెట్టడంతో దసరా రాబోతుండటం పక్కా అని తెలుస్తుంది. బ్లాక్‌బస్టర్ హిట్ 'బింబిసార' చిత్ర దర్శకుడు వశిష్ట ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

'అంజి', 'జగదేకవీరుడు అతిలోకసుందరి' చిత్రాల తర్వాత చిరంజీవి నుండి వస్తున్న పూర్తి స్థాయి సోషియో-ఫాంటసీ సినిమా కావడంతో ఈ దసరాకు బాక్సాఫీస్ వద్ద మెగాస్టార్ సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.



# సెన్సార్ నుంచి బటయపడని జననాయగన్

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'జననాయగన్' రిలీజ్ చుట్టూ ఇండస్ట్రీలో సరికొత్త చర్చ నడుస్తోంది. గత 7 నెలలుగా ఈ చిత్రం సెన్సార్ వివాదాలు, కోర్టు కేసుల కారణంగా వాయిదా పడుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం సెన్సార్ బోర్డు నుండి 'ఎ సర్టిఫికెట్ పొందే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే వారం రోజుల్లోగా ఈ తుది సర్టిఫికేషన్ పక్రియ పూర్తి కానుందని ఆ వెంటనే హిందీ, తెలుగు వెర్షన్ల సెన్సార్ ఫార్మాలిటీస్‌ను కూడా పూర్తి చేసేందుకు చిత్ర యూనిట్ ఎ÷-లాన్ చేస్తోంది. సెన్సార్ సమస్యలు వీడుతుండటంతో మేకర్స్ ఈ

సినిమాను జూలై 16 లేదా జూలై 23న థియేటర్లలోకి తీసుకురావాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఇప్పటికే ఈ విండోలో పలు క్రేజీ చిత్రాలు తమ విడుదల తేదీలను ప్రకటించాయి. జూలై 17న 'అన్వే డయానా', జూలై 23న 'మకుటం', 'ఇమ్మోర్టల్', అలాగే జూలై 31న 'డిసి', 'సిగ్మా' వంటి చిత్రాలు లైన్లో ఉన్నాయి. ఇప్పుడు ఒకవేళ దళపతి విజయ్







రేసులోకి వస్తే ఇప్పటికే ప్రమోషన్లు మొదలుపెట్టిన ఆయా చిత్రాల కలెక్షన్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. అయితే సెన్సార్ ఎ సర్టిఫికెట్ ఇస్తే చిన్న పిల్లలు ఈ సినిమా చూసేందుకు అనుమతించరు. తమ హీరో సినిమాను కావాలనే ఇబ్బందులు పెడుతున్నారని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానీ దళపతి చివరి చిత్రం కావడంతో ఈ సినిమా ఎప్పుడు వచ్చినా థియేటర్ల వద్ద జాతర ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.